పత్రికాప్రకటన                                                                 అమలాపురం, జూలై 15, 2018.

ఐ.పోలవరం మండలం పశువుల్లంక వద్ద జరిగిన పడవ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో ఆదుకుంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంశాఖా మంత్రి నిమ్మకాయ చినరాజప్ప అన్నారు. ఆదివారం మంత్రి యానాం బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపుకు విచ్చేసి జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పి విశాల్ గున్నితో కలిసి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ పడవ ప్రమాదం పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని అన్నారు . ప్రమాదంలో మరణించిన మహిళకు చంద్రన్న బీమా ద్వారా 5లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించడం జరుగుతుందని, అలాగే మరణించిన పిల్లలు ఆరుగురికి ఒక్కొక్కరికి మూడు లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పడవ ప్రమాదం జరిగిన ప్రదేశంలో 35 కోట్ల తో బ్రిడ్జి నిర్మాణం ప్రగతి దశలో ఉందని, ఇది త్వరలో పూర్తి కానున్నదని మంత్రి అన్నారు. లంక గ్రామాలు కావడంతో వీరు నాటు పడవల పైనే ప్రయాణం చేయడం పరిపాటని, వీరు ఆ గ్రామాలను విడిచి బయటకు రారని మంత్రి అన్నారు. గల్లంతైన ఏడుగురు కోసం తీవ్ర గాలింపు చర్యలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు. 25 పడవలు, స్థానిక మత్స్యకారుల సహకారంతో ఎన్‌డిఆర్ఎఫ్ , ఎస్‌డిఆర్ఎఫ్, నావీ బృందాలు గాలింపు చర్యల్లో పాల్గొన్నారని మంత్రి అన్నారు. ఎంత ఆలస్యం అయినప్పటికీ మృతదేహాలను గుర్తించి పోస్టు మార్టం అనంతరం వారి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే ఊడిముడి దగ్గర కూడా బ్రిడ్జి మంజూరు అయ్యిందని, అది కూడా పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలక్టర్ పశువుల్లంక వెళ్ళి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం హెలికాప్టర్ లో మంత్రి, జిల్లా కలక్టర్ ఏరియల్ సర్వే చేసి పరిస్థితిని పరిశీలి ంచారు.

ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, అమలాపురం ఆర్‌డిఓ బి.వి.రమణ, రామచంద్రపురం ఆర్‌డిఓ రాజశేఖర్, అమలాపురం డిఎస్‌పి ఎవిఎల్ ప్రసన్న కుమార్, మూడవ బెటాలియన్ కమాండెంట్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.